నిజం

శనివారం 21-02-2026

## మీడియా మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన

### రాందేవ్ హాస్పిటల్ సీఈవో:

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 20:** తెలంగాణ గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న సందర్భంగా రామ్‌దేవ్ రావు హాస్పిటల్ లో నిర్వహించిన వేడుకల భోజన కార్యక్రమానికి హాజరైన మీడియా మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు మీ విలువైన సమయం ఈ కార్యక్రమాన్ని మరింత, ప్రత్యేకంగా మార్చింది అని మీ నిరంతర సహకారం, వృత్తిపరమైన నిబద్ధతకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ స్మరణీయ సందర్భంలో భాగస్వాములైనందుకు మరొకసారి ధన్యవాదాలు. ఆదరపూర్వకంగా తెలియజేసిన మైత్రివనం సమీపంలోని నీలగిరి బ్లాక్ భవనంలో అగ్నిప్రమాదం..దట్టమైన పొగలు వెలువడుతుండటంతో బయటికి పరుగులు తీసిన ప్రజలు.నాలుగవ అంతస్తులోని ఇన్స్టిట్యూట్ లో చిక్కుకున్న విద్యార్థులు. పైన చిక్కుకున్న వారిని బాల్కనీ నుండి కాపాడిన పోలీసులు, ఫైర్ సిబ్బంది

## రంజాన్ నేపథ్యంలో బాలానగర్‌లో శాంతి కమిటీ సమావేశం




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 20:** రంజాన్ పండుగను పురస్కరించుకుని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులతో పోలీసులు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ భారతదేశం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ శాంతియుత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. అన్ని కులాలు, మతాల వారు సోదరభావంతో మెలగడం మంచి సంప్రదాయమన్నారు. ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైనదని, నమాజ్ సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే మత పెద్దలు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రంజాన్ మాసం మొత్తం ముస్లిం మత పెద్దలు, పోలీసుల సమన్వయంతో ఒక పీస్ కమిటీ ఏర్పాటు చేసి పరస్పరం సమాచారాన్ని పంచుకోవాలని ఏసీపీ సూచించారు. ఈ సమావేశంలో బాలానగర్ ఇన్‌స్పెక్టర్, ఇతర పోలీస్ అధికారులు, స్థానిక మత పెద్దలు పాల్గొన్నారు.

## కూకట్పల్లి వై జంక్షన్ వద్ద శ్రీ రాఘవేంద్ర హోటలను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 20:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వడ్డేపల్లి రాజేశ్వరరావు , మిత్రులు రామకృష్ణ , మహేష్‌ల ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి 'వై' జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన శ్రీ రాఘవేంద్ర హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి ఆహ్వానాన్ని మన్నించి పాల్గొన్నందుకు రాఘవేంద్ర హోటల్స్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించే విధంగా ఇలాంటి వ్యాపారాలు అభివృద్ధి చెందాలని, శ్రీ రాఘవేంద్ర హోటల్ ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆకాంక్షించారు.



**నిజం న్యూస్ హైదరాబాద్, ఫిబ్రవరి 20**

మైత్రివనం సమీపంలోని నీలగిరి బ్లాక్ భవనంలో అగ్నిప్రమాదం....

దట్టమైన పొగలు వెలువడుతుండటంతో బయటికి పరుగులు తీసిన ప్రజలు...

నాలుగవ అంతస్తులోని ఇన్స్టిట్యూట్ లో చిక్కుకున్న విద్యార్థులు...

పైన చిక్కుకున్న వారిని బాల్కనీ నుండి కాపాడిన పోలీసులు, ఫైర్ సిబ్బంది...

# మీర్‌పేట్ నంది హిల్స్ టీచర్స్ కాలనీలో మటన్, చికెన్ షాపులపై దాడులు కుళ్లిపోయిన మటన్ సీజ






### లైసెన్స్ లేకపోవడంతో కేసులు నమోదు

**నిజం న్యూస్ హైదరాబాద్, ఫిబ్రవరి 20:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఇచ్చిన కంప్లైంట్ మేరకు ఆకస్మిక తనిఖీలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ సర్కిల్‌లో మీర్‌పేట్ నంది హిల్స్ టీచర్స్ కాలనీలో ఉన్న మటన్ మరియు చికెన్ షాపులపై వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ రవిచంద్ర ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్, రాష్ట్ర నాయకులు అరుణ్ సింగ్, దుశ్యంత్ బల్బీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా "సైదులు మటన్ ఈ చికెన్ సెంటర్"లో కుళ్లిపోయిన మటన్‌ను ఫ్రిడ్జ్‌లో నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అలాగే సంబంధిత షాప్‌కు అవసరమైన లైసెన్స్ లేకపోవడంతో ఆ షాప్‌ను సీజ్ చేసి కోర్టుకు పంపించారు. ఇతర మటన్ మరియు చికెన్ షాపుల్లో కూడా సరైన లైసెన్సులు లేకపోవడం, నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం వంటి ఉల్లంఘనలు బయటపడటంతో జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డా"చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యానికి హానికరమైన కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా ఇలాంటి సమస్యలు ఎదురైతే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.

# రవీంద్రభారతిలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సభ కవి సమ్మేళనం



**నిజం న్యూస్ హైదరాబాద్ ఫిబ్రవరి 20:** మాతృభాష పరిరక్షణ అనేది మన సంస్కృతిని జాతి వ్యక్తిత్వాన్ని కాపాడుకోవడంలో కీలకమైందని మాతృభాష మన భావోద్వేగాలను వ్యక్తపరచడంలో జ్ఞానాన్ని తర్వాతరానికి అందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తుందని, యునెస్కో నివేదికలలో అంతరించిపోయే భాషలలో తెలుగు కూడా ఉండడం ఒక ప్రమాద సూచిక అని అందుకే ప్రతి ఇంట్లో కూడా తెలుగు మాట్లాడుకోవడం అలవాటుగా చేసుకోవాలని ఏ తెలుగు వాళ్ళు కలిసిన తెలుగులోనే మాట్లాడటం అనేది అలవాటు చేసుకోవాలని ఒకప్పుడు భారతదేశంలో 19,500 భాషలు ఉంటే ఈ రోజుల్లో ప్రధానంగా మాట్లాడే భాషలు 121 మాత్రమే ఉన్నాయని అందులో 22 భాషలు రాజ్యాంగం గుర్తించిందని, ఈరోజుకి తెలుగు మాట్లాడే వారి సంఖ్య ప్రపంచంలో గణనీయంగా ఉన్న భవిష్యత్తులో ఇది ప్రమాద స్థితిలోకి రావచ్చని నివేదికలు చెబుతున్నాయి. కాబట్టి ప్రతివారు అర్థం చేసుకుని ఇంటింటా తెలుగు మాట్లాడడం ప్రారంభించాలని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ అన్నారు. ప్రతినెల తెలుగు భాషకు సంబంధించిన కార్యక్రమాలు వివిధ జిల్లాలలో నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని దీనికి కవులందరూ సహకరించాలని ఈ సందర్భంగా అన్నారు.


### మాతృభాషను పరిరక్షించే బాధ్యత ప్రజలదే డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు.

"మాతృభాషను పరిరక్షించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. భాష జీవిస్తే సంస్కృతి నిలుస్తుంది, సంస్కృతి నిలిస్తే సమాజ ఐక్యత బలపడుతుంది" అని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం రవీంద్రభారతి మినీ హాల్‌లో భాషా సాంస్కృతిక శాఖ, జాతీయ తెలుగు సారస్వత పరిషత్, ఆదిదీలా ఫౌండేషన్, తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సభ--కవి సమ్మేళనంలో డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాతృభాష మన సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక విలువలకు పునాది అని, భాషను పరిరక్షించడం ద్వారా సమాజ చారిత్రిక వారసత్వం భవిష్యత్ తరాలకు అందేలా చేయవచ్చని ఆయన సూచించారు. కుటుంబ స్థాయిలో మాతృభాషలో సంభాషణను ప్రోత్సహించడం, పిల్లలకు కథలు, సాహిత్యం పరిచయం చేయడం, స్థానిక సాంస్కృతిక సంపదను అభివృద్ధి చేయడం సమాజ బాధ్యతగా ఆయన వివరించారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన అనేక దేశాలు తమ మాతృభాషను జాతీయ గౌరవంగా భావిస్తూ విద్య, పరిపాలన, సాంకేతిక రంగాల్లో విస్తృతంగా వినియోగిస్తున్నాయని డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు గుర్తుచేశారు. జపాన్, ఫ్రాన్స్, దక్షిణ కొరియా, ఇజ్రాయెల్, చైనా, బంగ్లాదేశ్ దేశాల అనుభవం భాషకు ఇచ్చే ప్రాధాన్యం జాతీయ గుర్తింపును బలపరుస్తుందని ఆయన ఉదాహరణగా వివరించారు. మాతృభాషలో ఆలోచన, ఇతర భాషల ద్వారా విజ్ఞానం అనే సమతుల దృక్పథం సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఎన్ బాలాచారి ప్రసంగిస్తూ భాషా అభివృద్ధిలో సాహిత్యం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. స్థానిక భాషల్లో రచన, పఠనం, కవితా వేదికలు, సాంస్కృతిక కార్యక్రమాల విస్తరణ ద్వారా భాషా చైతన్యం సమాజంలో మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రముఖ కవి రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ భాషా ప్రేమ, సాహిత్య అభిరుచి, సాంస్కృతిక అవగాహన పరస్పర సంబంధిత అంశాలుగా కొనసాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కేశిరాజు రామ్ ప్రసాద్ సభాధ్యక్షునిగా వ్యవహరించగా, డాక్టర్ ఎస్. ఆదినారాయణ సమన్వయకర్తగా, బడే సాబ్ ప్రధాన నిర్వాహకుడిగా వ్యవహరించారు. కార్యక్రమ నిర్వహణలో నిర్వాహక సంస్థల ప్రతినిధులు సమన్వయంతో పని చేయడం సభ విజయానికి దోహదపడింది. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కవి సమ్మేలనం నిర్వహణ డాక్టర్ రాధాకృష్ణ సాహితీవేత్తలు చెబ్రోలు శశిబాల, కృష్ణ చంద్రవల్లి, ప్రముఖ కవి డాక్టర్ ఆదినారాయణ, ఆదిదీలా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎ.వి.ఆర్. మూర్తి, జాతీయ తెలుగు సారస్వత పరిషత్ జాయింట్ సెక్రటరీ, పాలడుగు సరోజినీదేవి, మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ (విరమణ), గంట మనోహర్ రెడ్డి, ప్రముఖ , డాక్టర్ అర్ధ చంద్రప్రకాశ్ రెడ్డి, గోల్కొండ సాహిత్య కళా సమితి అధ్యక్షులు, లక్ష్యసాధన ఫౌండేషన్ ఛైర్మన్ ప్రజ్ఞారాజు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గజవెల్లి సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొని కవితా పఠనాలతో సభను సమృద్ధిగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో మాతృభాషా పరిరక్షణ, సాహిత్య సేవ, సామాజిక చైతన్యం, సాంస్కృతిక విస్తరణ రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి విశిష్ట పురస్కారాలు ప్రదానం చేశారు. డాక్టర్ చవాకుల సూర్యనరేష్ బాబు, డాక్టర్ పేరుక రాజు, చవాకుల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, ఎయ్యపు మామిడివల్లి, వనజ బాలసాని, ప్రీతాదాస్, పోలగాని భానుతేజ, రచయిత--కవి గాలిదేవర సత్యనారాయణ, కర్నాటి రఘురాములు గౌడ్, జనపాల శంకరయ్య, బి. గీత, డాక్టర్ వాసర వేణి పరశురాములు, డాక్టర్ కొలాటి చిన్న పెద్దిరాజు, వేముల వేమన, చరణ్ సాయి దాసు, కవిరత్న డాక్టర్ ఉషారాణి కోగంటి, అంబటి నివాసరావు, వీరబొమ్మ రమేష్, మహేష్ ధీర తదితరులు సత్కారం అందుకున్నారు. మాతృభాషా పరిరక్షణ, సాహిత్య చైతన్యం, సాంస్కృతిక విస్తరణ లక్ష్యాలతో నిర్వహించిన ఈ కార్యక్రమం మాతృభాష గౌరవాన్ని మరింత బలపరిచింది. సభ అంతటా భాషా ప్రేమ, సాహిత్య ప్రేరణ, సంస్కృతి పరిరక్షణ భావాలు ప్రతిధ్వనించాయి. మాతృభాషను ప్రేమించి వినియోగించే సామాజిక వాతావరణం మరింత విస్తరించాలని సభలో పిలుపునిచ్చారు.

# శోభయామానంగా విగ్రహా ప్రాణప్రతిష్ట పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20:** శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి పర్యవేక్షణలో... శ్రీ షిర్డి సాయినాథ, మార్కండేయ స్వామి మరియు సంతాన నాగదేవత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం. శేరిలింగంపల్లి డివిజన్... రాజీవ్ గృహకల్పలో ఆధ్యాత్మిక చింతనతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, శేరిలింగంపల్లి అభివృద్ధికి భగవంతుడి ఆశీస్సులు ఉండాలనే ఒక గొప్ప సంకల్పంతో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి ఆలయం వైభవోపేతంగా ప్రారంభమైంది. మూడు రోజుల నుంచి జరుగుతున్న ఉత్సవాలు.. చివరి అంకానికి చేరుకున్నాయి. ఉదయం నుంచే రిత్వికుల మంత్రోచ్చారణల నడుమ యజ్ఞశాలలో హోమాలు నిర్వహించారు. పలు పూజా క్రతువులను పూర్తి చేసిన రుత్వికులు ప్రధాన ఆలయాలతో పాటు.. ఉపాలయాల గోపురాలపై కలశ ప్రతిష్ట చేపట్టారు. అనంతరం శ్రీ షిర్డి సాయినాథ, మార్కండేయ స్వామి మరియు సంతాన నాగదేవత అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవ దేవతల పాదాలచెంద బీజాక్షర బంగారు యంత్రాన్ని ఉంచడంతోపాటు.. పీఠంపై విగ్రహాలను ప్రతిష్టించారు. యజ్ఞశాలలో పలు పూజా క్రతువులు నిర్వహించిన వేద పండితులు కలశాల ద్వారా దేవదేవులకు ప్రాణ ప్రతిష్ట చేశారు. అనంతరం వివిధ కార్యక్రమాలు నిర్వహించి అలంకరణ పూర్తి చేసి సాధారణ భక్తులకు దర్శన అవకాశం కల్పించారు. ఉత్సవాలను తిలకించేందుకు వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరు దైవచింతన అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ చారిత్రాత్మక వేడుక మన సాంస్కృతిక పునరుజ్జీవనానికి సంకేతంగా నిలిచిందని అన్నారు. ఆ భగవంతుడుకీ సేవ చేసుకునే భాగ్యం కలిగినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని.. జన్మ ధన్యుడినని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు స్థానిక ప్రజలు మాట్లాడుతూ.. రెండు సార్లు కార్పొరేటర్ గా గెలిపించుకున్నామని అందుకు మా ప్రాంతం మౌలిక సదుపాయాలతో అభివృద్ధి పరిచారని.. అలాగే తన సొంత ఖర్చులతో బడి నిర్మించి ఎందరో పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని.. మాకోసం మరెన్నో సేవ కార్యక్రమాలు చేశారని.. అందులో భాగంగా ఒక గొప్ప



సంకల్పంతో తన సొంత ఖర్చులతో అన్ని హంగులతో సకల సౌకర్యాలతో, ప్రశాంతత వాతారణంలో ఆలయం నిర్మించి.. మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని కొనియాడారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ.. సాయిబాబా ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని అలాగే భవిష్యత్తులో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం అన్న ప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

TG/TEL/25/A3731
# నిజం
దృష్టి తెలుగు న్యూస్
శనివారం 21-02-2026



## జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా?

ఈ నేపథ్యంలోనే ఇప్పటికే జాన్వీ దాదాపు పది సినిమాలు చేసింది. కానీ వాటిలో ఏ సినిమాతోనూ జాన్వీ నటిగా తన సత్తా ఏంటో ప్రూవ్ చేసుకోలేకపోయింది.

బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ గురించి కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన అందంతో గ్లామర్ ఇండస్ట్రీలో ఇప్పటికే తనదైన ముద్ర వేసుకున్న జాన్వీ కెరీర్ స్టార్టింగ్ లో పెద్దగా హిట్లు అందుకుంది లేదు. అయినప్పటికీ జాన్వీ గ్లామర్ కారణంతో మంచి ఆఫర్లు అందుకుంటూనే వస్తుంది. గ్లామర్ పాత్రలకే పరిమితమైన జాన్వీ ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి ఈ నేపథ్యంలోనే ఇప్పటికే జాన్వీ దాదాపు పది సినిమాలు చేసింది. కానీ వాటిలో ఏ సినిమాతోనూ జాన్వీ నటిగా తన సత్తా ఏంటో ప్రూవ్ చేసుకోలేకపోయింది. ఇప్పటివరకు జాన్వీ చేసిన ఏ పాత్రా ఆమెలోని టాలెంట్ ను బయటకు తీసుకొచ్చే స్కోప్ ను ఇవ్వలేదు. సౌత్ లో ఎన్టీఆర్ తో చేసిన దేవర లో కూడా జాన్వీ గ్లామర్ కే పరిమితమైంది తప్పింది నటనకు ప్రాధాన్యత లేదు. జాన్వీ ఆశలన్నీ పెద్ది పైనే! దీంతో యాక్టింగ్ పరంగా జాన్వీ ఆడియన్స్ లో ఎలాంటి ఆదరణ అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు జాన్వీ తన ఆశలన్నింటినీ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో చేస్తున్న పెద్దిపై పెట్టుకుంది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్దిలో జాన్వీ హీరోయిన్ గా కనిపించనుండగా, రీసెంట్ గా మూవీ నుంచి రిలీజైన చికిరి సాంగ్ లో ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ చికిరి సాంగ్ తో ఆకట్టుకున్న జాన్వీ అంతేకాదు, పెద్ది మూవీలో జాన్వీ కోసం బుచ్చిబాబు చాలా మంచి పాత్రను రాశారని, పెద్దిలో జాన్వీ క్యారెక్టర్ కథను ముందుకు నడిపే విధంగా ఉంటూనే, ఆ పాత్రకు చాలా వెయిట్ ఉంటుందని అంటున్నారు. ఇప్పటికే చికిరి సాంగ్ మిలియన్ల వ్యూస్ ను అందుకుని చార్ట్‌బస్టర్ గా నిలవగా, చరణ్ డ్యాన్స్ మూమెంట్స్, జాన్వీ గ్లామర్ సాంగ్ ను రిపీట్స్ లో చూసేలా చేస్తున్నాయి. చూస్తుంటే జాన్వీ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బ్రేక్ పెద్ది మూవీతో దక్కేట్టుంది.

## గ్లింప్స్ ఈవెంట్ తోనే రికార్డు కొట్టనున్న మహేష్- జక్కన్న

అందరూ పాటలకు, ట్రైలర్ కు, ప్రీ రిలీజ్ కు ఈవెంట్ నిర్వహిస్తే.. జక్కన్న ఏకంగా ఇందులో టైటిల్, మహేష్ బాబు ఫస్ట్ లుక్ రివీల్ చేసేందుకే ఈవెంట్ ప్లాన్ చేశారు.



సోషల్ మీడియాలో ఇప్పుడు చర్చంతా సూపర్ స్టార్ మహేష్- దర్శకధీరుడు రాజమౌళి సినిమాపైనే ఉంది. సినిమా మొదలైనప్పటి నుంచి ఎలాంటి అప్డేట్లు పంచుకోని డైరెక్టర్ జక్కన్న ఈ నెలలో భారీ ఈవెంట్ ప్లాన్ చేయడంతో సినీ ప్రియుల చూపంతా ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ వైపే మళ్లింది. అందులోనూ నిన్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ పోస్టర్ రిలీజ్ చేసి ఇండస్ట్రీ చూపంతా తన వైపునకు తిప్పుకున్నారు. ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి రాజమౌళి తన సినిమాను అందరిలా కాకుండా భిన్నంగా చూపించాలనుకుంటారు. ప్రమోషన్స్ లోనూ డిఫరెండ్ చూపిస్తారు. ఇప్పుడు ఈ సినిమాకు కూడా అదే ఫాలో అవుతున్నారు. అందరూ పాటలకు, ట్రైలర్ కు, ప్రీ రిలీజ్ కు ఈవెంట్ నిర్వహిస్తే.. జక్కన్న ఏకంగా ఇందులో టైటిల్, మహేష్ బాబు ఫస్ట్ లుక్ రివీల్ చేసేందుకే ఈవెంట్ ప్లాన్ చేశారు. ఇది ఈ నెల 15న హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీ లోనే గ్రాండ్ గా జరగనుంది. ఈ ఈవెంట్ కోసం భారీ సెటప్ ఏర్పాటు చేయిస్తున్నారు. ఇందులో గ్లింప్స్ కూడా వచ్చే ఛాన్స్ ఉంది. ఇప్పటికే పనులు ప్రారంభమైపోయాయి. వేడుకకు 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తైన భారీ ప్లాట్ ఫామ్ సిద్ధం చేస్తున్నారు. భారతీయ సినీ చరిత్రలో ఈ రేంజ్ లో ఈవెంట్ స్టేజ్ సెట్ చేయడం ఇదే తొలిసారి. ఈ ఘనత కూడా జక్కన్నకే దక్కనుంది. ఈ సెటప్ కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ అంతేకాకుండా ఈ ప్రోగ్రామ్ జియో హాట్స్టార్ ఓటీటీ ప్లాట్ ఫామ్ లో లైవ్ స్ట్రీమింగ్ కూడా కానుంది. ఇది కూడా ఒక రకమైన రికార్డే కానుంది. ఓ సినిమాకు సంబంధించి గ్లింప్స్ రిలీజ్ ఈవెంట్ లైవ్ స్ట్రీమింగ్ అవ్వడం తొలిసారి. అయితే రాజమౌళి ఇప్పటికే అభిమానులకు హామీ ఇచ్చారు. ఈ నవంబర్ లో భారీ సర్ ప్రైజ్ ఉంటుందని చెప్పారు. ఆయన చెప్పారంటే, చేస్తారంతే అనే నమ్మకం ఫ్యాన్స్ లో కూడా ఉంది. నిన్న పృథ్వీరాజ్ సుకుమారన్ పుట్టినరోజు సందర్భంగా పోస్టర్ విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా? %ూాంజవతీఱంవవఎవత్% ఈ పోస్టర్ చూస్తేనే ఏదో గట్టిగా ప్లాన్ చేస్తున్నారని అనిపిస్తుంది. తెలుగులో ఇప్పటిదాకా ఎవరూ టచ్ చేయని జానర్ ను చూపించనున్నాడు. ఇక రానున్న వారంలో కూడా మరికొన్ని అప్డేట్లు ఇచ్చే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం మూవీటీమ్ క్లైమాక్స్ షూటింగ్ లో బిజీ బిజీగా ఉంది. హీరోయిన్ గా నటిస్తున్న ప్రియాంక చోప్రా కూడా హైదరాబాద్ వచ్చేసింది. కీలక పాత్రలపై సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. గ్లోబ్ ట్రాటర్ గా ఇది పాన్ వరల్డ్ రేంజ్ రానుంది.

## పెద్ది సాంగ్ రెస్పాన్స్ ఎలా ఉంది?

రామ్ చరణ్, బుచ్చిబాబు, ఏ.ఆర్. రెహమాన్.. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' పై అంచనాలు భారీగానే ఉన్నాయి.



రామ్ చరణ్, బుచ్చిబాబు, ఏ.ఆర్. రెహమాన్.. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' పై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ అంచనాల మధ్య, సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ "చికిరి చికిరి" విడుదలైంది. ఈ పాటకు ప్రేక్షకుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందన్న ఆసక్తి అందరిలోనూ కనిపించింది. 24 గంటలు గడిచేసరికి, ఈ పాటకు సంబంధించిన గణాంకాలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. మొదటి 24 గంటల్లో ఈ పాట యూట్యూబ్‌లో ఆకట్టుకునే నంబర్లను నమోదు చేసింది. అన్ని భాషల్లో కలిపి ఈ పాట 29.19 మిలియన్ వ్యూస్‌ను సాధించినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇది సౌత్ ఇండియా సినిమా పాటల పరంగా ఒక బలమైన ఓపెనింగ్ అని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ వ్యూస్ ద్వారా 'పెద్ది' సినిమాకు ఉన్న హైప్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి వ్యూస్ మాత్రమే కాదు, లైక్స్ పరంగా కూడా ఈ పాట గట్టిగానే రిజిస్టర్ అయింది. మొదటి 24 గంటల్లోనే "చికిరి చికిరి" సాంగ్ 676.4 (6.7 లక్షలకు పైగా) లైక్స్‌ను దక్కించుకుంది. ఇది తెలుగు ఫిలిం ఇండస్ట్రీ చరిత్రలో టాప్ 4వ స్థానం కావడం గమనార్హం. ఈ రేంజ్ నంబర్లకు ప్రధాన కారణం రామ్ చరణ్ అని స్పష్టంగా తెలుస్తోంది. ఆయన కొత్త రగ్గడ్ లుక్, జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో వేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ స్టెప్స్ విజువల్‌గా పాటను మరో స్థాయికి తీసుకెళ్లాయి. చాలా కాలం తర్వాత చరణ్ నుంచి ఫ్యాన్స్ కోరుకునే డ్యాన్స్ మూమెంట్స్ దొరకడంతో, విజువల్స్‌కు భారీ రెస్పాన్స్ వస్తోంది. %ూశ్రీంశీ =ఘుఎ% - హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ అయితే, ఆడియో పరంగా ఇది మిక్స్ డ్ టాక్ ని అందుకుంటోంది. ఇది ఏ.ఆర్. రెహమాన్ మార్క్ సాంగ్ అని, విన్న వెంటనే కాకుండా, వినగా వినగా ఎక్కే (స్లో పాయిజన్) మెలోడీ అని కొందరు అభిప్రాయపడుతున్నారు. మోహిత్ చౌహాన్ సాఫ్ట్ వాయిస్‌ను ఇలాంటి పక్కా రూరల్ పాటకు వాడటం ఒక కొత్త ప్రయోగం. మొత్తంగా చూస్తే, "చికిరి చికిరి" ఆడియో ఒక ప్రయోగంలా ఉన్నప్పటికీ, రామ్ చరణ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్.. ఆ ప్రయోగాన్ని కూడా సక్సెస్ వైపు నడిపించాయి. ఆడియో విజువల్స్ కలిసి పాటను పెద్ద హిట్ చేశాయి. 2026లో రానున్న సినిమాకు ఈ ఫస్ట్ సింగిల్ ఒక సాలిడ్ బేస్‌మెంట్ వేసిందని చెప్పొచ్చు.


## డే 1 రికార్డ్.. అఖండ 2 కొట్టగలదా?



2025 బాక్సాఫీస్ ప్రయాణం దాదాపు ఎండింగ్ కి వచ్చేసింది. ఈ ఏడాది చాలా భారీ సినిమాలు, భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చాయి. కొన్ని హిట్టయ్యాయి, కొన్ని ఫ్లాప్ అయ్యాయి. కానీ, "ఓపెనింగ్ డే మానియా" అంటే ఏంటో చూపించింది మాత్రం రెండే రెండు సినిమాలు. ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర "డే 1" వంద కోట్ల క్లబ్‌లో చేరడం అనేది ఇప్పుడు కొత్త బెంచ్‌మార్క్‌గా మారింది. ఈ ఏడాది ఆ ఫీట్‌ను అందుకున్నవి రెండే సినిమాలు. ఈ లిస్ట్‌లో మొదటిది, కోలీవుడ్ నుంచి వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ 'కూలీ'. లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో విడుదలకు ముందు ఉన్న హైప్, రజనీ స్టైల్ కలిసి.. ఆ సినిమాకు మొదటి రోజు 100 కోట్లకు పైగా ఓపెనింగ్ తెచ్చిపెట్టాయి. ఆ తర్వాత సినిమా ఫ్లాప్ అయినా, ఓపెనింగ్ మాత్రం రికార్డే. ఇక రెండోది, టాలీవుడ్ నుంచి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ'. పవన్ మానియాకు, సుజీత్ స్టైలిష్ టేకింగ్ తోడవ్వడంతో 'ఓజీ' కూడా ఫస్ట్ డే 100 కోట్ల క్లబ్‌లో ఈజీగా అడుగుపెట్టింది. ఏడాదిలోపే 5 విభిన్న పాత్రలు.. ఇప్పుడు, 2025 ముగింపులో అందరి కళ్లూ ఒకే ఒక్క సినిమాపై పడ్డాయి. డిసెంబర్ 5న రాబోతున్న 'అఖండ 2'. 'అఖండ'కు సీక్వెల్, బాలకృష్ణ బోయపాటి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అంచనాలు హై రేంజ్ లోనే ఉన్నాయి. ప్రశ్న ఇప్పుడు సినిమా హిట్టా ఫ్లాపా అని కాదు.. 'అఖండ 2' ఈ 100 కోట్ల ఓపెనింగ్ క్లబ్‌లో మూడో సినిమాగా నిలవగలదా? అనేది అసలు పాయింట్. 'అఖండ 2'కు ఉన్న పాజిటివ్ వైబ్స్ మామూలుగా లేవు. ఇది ఒక నార్మల్ సీక్వెల్ కాదు. బాలయ్య 'అఘోరా' గెటప్‌కు ఉన్న క్రేజ్, బోయపాటి మార్క్ 'పూనకాలు' తెప్పించే ఎలివేషన్స్, దానికి తోడు థమన్ మ్యూజిక్.. ఈ కాంబోకు తిరుగులేదు. ఫస్ట్ సింగిల్ "అఖండ తాండవం" కోసం ఏకంగా శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ లాంటి ఇద్దరు లెజెండ్స్‌ను దించడం చూస్తే, థమన్ ఏ రేంజ్‌లో ప్లాన్ చేశాడో అర్థమవుతోంది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి అయితే, 100 కోట్ల ఓపెనింగ్ అనేది మాటలు కాదు. దానికి కేవలం తెలుగు రాష్ట్రాల్లో రికార్డులు బద్దలు కొడితే సరిపోదు. పాన్ఇండియా రేంజ్‌లో, ముఖ్యంగా హిందీ, తమిళ, కన్నడ మార్కెట్లలో కూడా ఒకేసారి భారీ ఓపెనింగ్ రావాలి. 'అఖండ' మొదటి భాగం తెలుగులో ఇండస్ట్రీ హిట్ రేంజ్ ఆడినా, దాని ఫస్ట్ డే వరల్డ్‌వైడ్ కలెక్షన్ 100 కోట్లు దాటలేదు. ఇప్పుడు సీక్వెల్, మొదటి భాగం కంటే 5 రెట్లు పెద్ద ఓపెనింగ్ తెస్తేనే ఈ ఫీట్ సాధ్యమవుతుంది. 'కూలీ'కి రజనీన్ లోకేష్ కాంబో, 'ఓజీ'కి పవన్ సుజీత్ క్రేజ్ వర్కవుట్ అయ్యాయి. మరి, బాలయ్య బోయపాటి అనే బ్రాండ్.. ఆ ఇద్దరు సూపర్ స్టార్ల ఓపెనింగ్ డే రికార్డును అందుకునేంత పవర్ చూపిస్తుందా? అనేది పూర్తిగా ట్రైలర్ క్రియేట్ చేయబోయే హైప్ మీదే ఆధారపడి ఉంది. ట్రైలర్ గనుక 'అఖండ 1'కి మించి "జాతర" మోడ్‌లో ఉంటే, ఈ రికార్డును కొట్టడం అసాధ్యమేమీ కాకపోవచ్చు.

## సైక్ సిద్ధార్థ్ టీజర్ రిలీజ్..

ఈ మధ్యకాలంలో సెన్సార్ బోర్డు ఎన్ని కోతలు విధించినప్పటికీ కూడా అటు దర్శకనిర్మాతలు ఏదో ఒక బూతు సన్నివేశాలను సినిమాలో పెట్టడం.. బూతు పదాలను వాడడం సహజం అయిపోయింది. ఒకప్పుడు బూతు మాట్లాడడం అంటేనే మహా పాపంగా భావించే కాలం నుండి నేడు సినిమాలలో కూడా ఈ పదాలను ఉపయోగించే స్థాయికి చేరుకున్నారు అంటే.. ఈ పదాలను ప్రజలు ఎంత అవలీలగా ఉపయోగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ పదాలు వినడానికి కాస్త ఇబ్బందిగా ఉన్నా.. సినిమాలలో పదేపదే ఉపయోగిస్తూ.. చూసే ఒక వర్గం ఆడియన్స్ కి ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇకపోతే ఇలాంటి పదాలను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డు చెప్పినా.. ఇవి సహజంగా వాడే పదాలే కదా అంటూ దర్శకనిర్మాతలు కూడా సమర్థించుకుంటున్నారు. అయితే ఇప్పుడు అలాంటి బూతు పదాలతోనే మనం ముందుకు రాబోతున్నారు నందు. ఏడాదిలోపే 5 విభిన్న పాత్రలు.. ప్రముఖ హీరో నందు తాజాగా నటించిన చిత్రం సైక్ సిద్ధార్థ్.. తాజాగా హీరో క్యారెక్టరైజేషన్ ను రివీల్ చేస్తూ టీజర్ విడుదల చేశారు. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి నందు హీరో మాత్రమే కాకుండా రచన కూడా అందించారు. ఆసియన్ సురేష్ సంస్థలు నిర్మాణ భాగస్వామ్యం కాగా.. క్యాస్టింగ్ లో యామిని భాస్కర్, ప్రియాంక రెబెకా తదితరులు నటిస్తున్నారు. స్మరణ్ సాయి సంగీతం అందిస్తున్నారు. సినిమా విషయానికి వస్తే.. తాజాగా విడుదల చేసిన టీజర్ లో హైదరాబాదులో ఉండే ఒక యువకుడి పాత్రలో నందు నటిస్తున్నట్లు చూపించారు. నగర వాతావరణం మనుషుల ప్రవర్తన చూసి విసిగిపోయిన సైకో తరహాలో మాటకు ముందు.. వెనుక బూతులు లేనిదే సంభాషణ చేయలేదు. స్నేహితుడైనా.. ప్రియురాలైనా.. ఈయన మాటలకు బెదిరిపోవాల్సిందే. యూత్ ని టార్గెట్ చేయడమే ఈ కథ ప్రధాన ఉద్దేశం గా అనిపిస్తుంది. ఇకపోతే ఆర్టిస్ట్ గా నందు మంచి పెర్ఫార్మర్ అయినప్పటికీ కనీసం ఫ్యామిలీతో కూర్చుని టీజర్ కూడా చూడలేనంత బూతులు ఇందులో పుష్కలంగా కనిపిస్తున్నాయి. మరి దీనిపై ఇటు ఆడియన్స్ లో అటు అభిమానులలో ఎలాంటి స్పందన లభిస్తుందో చూడాలి. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి ఇక నందు విషయానికి వస్తే.. తెలుగు, తమిళ్ భాషా చిత్రాలలో నటుడిగా నటించడమే కాకుండా.. డబ్బింగ్ ఆర్టిస్టుగా కూడా తనకంటూ ఒక పేరు సొంతం చేసుకున్నారు. నందు 2006లో వచ్చిన ఫోటో సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ తర్వాత ప్రేమించే రోజుల్లో, 100% లవ్, ఆటోనగర్ సూర్య, పాఠశాల, రభస, ఐస్ క్రీమ్ 2, పెసరట్టు, సవారి, సెహరి, బొమ్మ బ్లాక్ బస్టర్, ప్రసన్న వదనం వంటి చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గానే కాకుండా హీరోగా కూడా తనకంటూ ఒక పేరు సొంతం చేసుకున్నారు నందు. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ ఎప్పుడు విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరించిన నందు మరో కొత్త సినిమాతో ప్రేక్షకులను అలరించబోతున్నారు.



మరి ఈ సినిమాతో నందు ఎలాంటి విజయాన్ని అందుకుంటారో చూడాలి. ఇకపోతే సింగర్ గీతామాధురిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.

## రేసు గుర్రం' నటుడికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు



రేసు గుర్రం చిత్రంలో తనదైన అద్భుత నటనతో అలరించిన బాలీవుడ్ నటుడు రవికిషన్ రాజకీయాల్లోను చురుగ్గా ఉన్న సంగతి తెలిసిందే. భాజపా ఎంపీగా ఆయన ప్రజా జీవితంలో సేవాకార్యక్రమాలతో మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే ఆయనకు పంజాబీ డాన్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో బెదిరింపు కాల్ రావడం సంచలనమైంది. రవికిషన్ ప్రస్తుతం బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భాజపా తరపున స్టార్ క్యాంపెయినర్ గా ఉన్నారు. %ూశ్రీంశీ =ఘుఎ% - ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి మేం అతడిని చూసుకుంటాం! అంటూ హత్యా బెదిరింపును ఎదుర్కొన్నాడు. కాల్ చేసిన వ్యక్తులు తాము లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కి చెందిన వాళ్లమని చెప్పుకున్నట్లు తెలిసింది. రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ విహార్ విస్తార్ కాలనీ ప్రాంతంలో నివసిస్తున్న ఎంపీ జ్యోతిష్కుడు ప్రవీణ్ శాస్త్రి మొబైల్ ఫోన్‌కు ఈ బెదిరింపు సందేశం వచ్చింది. నాలుగు రోజుల క్రితం తనకు 7904161800 నంబర్ నుంచి ఫోన్ కాల్ లో వచ్చిన బెదిరింపు వివరాలను ప్రవీణ్ శాస్త్రి వివరించారు. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ ఈసారి మోడీ - యోగి ఇద్దరూ వెళ్లిపోతారు! అని బెదిరిస్తూ, ఎంపీ రవి కిషన్‌ను జాగ్రత్తగా చూసుకుంటా నని సదరు గ్యాంగ్ స్టర్ బెదిరించాడు. బెదిరింపు తర్వాత ప్రవీణ్ శాస్త్రి రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేశారు. తాజా బెదిరింపును అనుసరించి రవికిషన్ తీవ్రమైన ప్రమాదంలో ఉన్నాడని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అతడికి ఉన్న ప్రమాదం దృష్ట్యా పోలీసులు భద్రత పెంచాలని కోరుతున్నారు. జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా? %ూాంజవతీఱంవవఎవత్% ఎంపీ రవి కిషన్ ప్రస్తుతం ప్రజా జీవితంలో చాలా చురుగ్గా ఉన్నారని , బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ శాస్త్రి ప్రభుత్వానికి భద్రతను పెంచాలని లేఖ రాశారు. ఎంపీ రవికిషన్ అధికార పార్టీ భాజపా తరపున ప్రచార కార్యక్రమాలలో చాలా చురుగ్గా ఉన్నారు. అతడికి బెదిరింపులు రావడంతో భాజపా నేతల్లో ఆందోళన నెలకొంది. లారెన్స్ బిష్ణోయ్ ముఠా నుండి వచ్చిన కాల్ ను అనుసరించి పూర్తి సమాచారం తెలుసుకునేందుకు, బెదిరింపు స్థాయిని అంచనా వేయడానికి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆరేళ్ల తర్వాత మళ్లీ కలవబోతున్న స్టార్స్.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఇంతకుముందు సల్మాన్ ఖాన్ స్నేహితుడు, ప్రముఖ ఎమ్మెల్యే బాబా సిద్ధిఖీని దారుణంగా కాల్చి చంపిన సంగతి తెలిసిందే. సల్మాన్‌ని అతడి కుటుంబాన్ని చంపేస్తామని పదే పదే హెచ్చరికలు పంపుతున్నాడు. ఇప్పుడు మరో నటుడు రవికిషన్ కి గ్యాంగ్ స్టర్ నుంచి బెదిరింపులు రావడంతో సెలబ్రిటీ ప్రపంచం ఆందోళనలో ఉంది. పోలీసులు ప్రస్తుతం రవికిషన్ బెదిరింపుల మ్యాటర్ ని సీరియస్ గా తీసుకున్నారని సమాచారం.

Ho no:LIG-32,, Ph No:- 9247842354, 9059207979,near water tank, Bharat Nagar colony, moosapet, Hyderabad, pin code 500018.